# ఎన్‌కౌంటర్‌లో మావో నేతల మృతి

- ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు నేతలు మృతి
- మృతుల్లో సీసీ సభ్యుడు గాజర్ల రవి, కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి భార్య అరుణ
- మూడు రాష్ట్రాల్లో గాజర్ల రవిపై రూ.కోటి రివార్డు



**కొత్తగూడెం-నవభూమిబ్యూరో:** భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురుకాల్పుల్లో ఆ పార్టీ అగ్రనేతలు ముగ్గురు మృతిచెందారు. ఈ ఘటన ఏపీ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లాలో బుధవారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం-మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు గ్రేహౌండ్స్ భద్రతా దళాలు కూం బింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో తారసపడిన మావోయిస్టులు భద్రతా దళాలపైకి కాల్పులు జరిపారు.

వెంటనే అప్రమత్తమైన గ్రేహౌండ్స్ బలగాలు ఎదురుకాల్పులకు దిగడంతో ఇరువర్గాల మధ్య సుమారు రెండు గంటలపాటు భీకరపోరు జరిగినట్లు తెలుస్తోంది. భద్రతా దళాల ధాటికి తాళలేక మావోయిస్టులు కాల్పులు జరుపుతూనే అక్కడి నుంచి పారిపోయారు. అనంతరం ఘటనా స్థలం నుంచి ముగ్గురు మావోయిస్టుల మృతదేహాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు, అంధ్రా-ఒడిశా బోర్డర్ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యుడు గాజర్ల రవి అలియాస్ ఉదయ్ అలియాస్ గణేశ్ అలియాస్ బిరుసు, ఏపీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు, ఏఓబీ సభ్యురాలు వెంకటరవి లక్ష్మీచైతన్య అలియాస్ అరుణ అలియాస్ రూపి కాగా.. మరొకరిని ఏరియా కమిటీ సభ్యుడు అంజుగా పోలీసులు గుర్తించారు.


జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం వెలిశాల గ్రామానికి చెందిన గాజర్ల రవి(సీసీఎం)పై మూడు రాష్ట్రాల్లో కలిపి రూ.కోటి రివార్డు, ఏపీ రాష్ట్రం విశాఖపట్నం జిల్లా పెందుర్తి మండలం కరకవానిపాలెం గ్రా మానికి చెందిన అరుణ(ఎస్‌జెడ్‌సీఎం)పై రూ.25 లక్షల రివార్డు ఉన్నాయి. ఈ ఏడాది జనవరి 21న ఛత్తీస్‌గఢ్-ఒడిశా సరిహద్దు గరియాబంద్ జిల్లా కులరీఘాట్ దండకారణ్యంలో జరిగిన ఎదురుకాల్పుల్లో మృతిచెందిన కేంద్ర కమిటీ సభ్యుడు చలపతి భార్యే అరుణ. శాంతి చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ లేఖ విడుదల చేసిన ఈమె ఎన్‌కౌంటర్‌లో మృతిచెందారు.

మావోయిస్టు పార్టీలో ప్రస్తుతం కీలకంగా వ్యవహరిస్తున్న గాజర్ల రవి, అరుణ మృతి తో ఆ పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలినైట్లెంది. కేంద్ర ప్రభుత్వంతోపాటు రాష్ట్ర ప్ర భుత్వం సైతం మావోయిస్టు పార్టీకి చెందిన అగ్రనేతలనే టార్గెట్ చేసినట్లు తెలుస్తోంది. ఇప్పటివరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి నంబాల కేశవరావు మృతి అనంతరం కేంద్ర కమిటీ సభ్యుడు సుధాకర్, రాష్ట్ర కమిటీ సభ్యుడు భాస్కర్, ఇప్పు డు గాజర్ల రవి, అరుణ వరుస ఎన్‌కౌంటర్లు ఆ పార్టీని చిన్నాభిన్నం చేసినట్లు తెలుస్తోంది.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూన్ 18:-** భవనగిరి జిల్లా వాసాలమర్రి గ్రామంలో ఇండ్ల నిర్మాణం పేరుతో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతిలో మోసపోయిన ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ. హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. "వాసాలమర్రి గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు 2020 నవంబర్ 1న ముఖ్యమంత్రి హెూదాలో కేసీఆర్ ఆనాడు ప్రకటించారు. 2021 జూన్ 22న గ్రామసభ నిర్వహించి స్థానికులతో సహపంక్తి భోజనం చేశారు. బంగారు వాసాలమర్రిగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కట్టించి ఇస్తానని హామీ ఇచ్చారు. కానీ వాస్తవంగా ఆరోజు నుంచి ముఖ్యమంత్రి పదవి నుంచి దిగిపోయే 2023 డిసెంబర్ 7వ తేదీ వరకు వాసాలమర్రి వైపు కన్నెత్తి చూడలేదని బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో విమర్శించారు. ఆయన ఫాంహౌస్‌కు వెళ్లడానికి రోడ్డు విస్తరణ కోసం రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఇండ్లను కూల్చివేసి నిలువ నీడ లేకుండా చేశారు. ఆ బాధితులు ఇండ్లు కోల్పోయి తాత్కాలికంగా గుడిసెలు, టెంట్లు వేసుకొని కాలం వెళ్లదీస్తున్నారు. బంగారు వాసాలమర్రి దేవుడెరుగు.. ఉన్న ఇండ్లను కోల్పోయామని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీరికి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని ఇందిరమ్మ ప్రభుత్వం అక్కున చేర్చుకుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు వాసాలమర్రి గ్రామంలో సర్వే నిర్వహించి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులను గుర్తించడం జరిగింది. అర్హులైన 205 మందికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశాం. ఇందుకు సంబంధించిన మంజూరు పత్రాలను గురువారం నాడు నేనే స్వయంగా వారికి అందజేస్తున్నానన్నారు.




నవభూమి
జిల్లా అనుబంధం
19 జూన్ ,2025 గురువారం పేజీలు:5
www.epaper.navabhoomi.in


# చినుకు పడదు చింత తీరదు!

- ముందే వచ్చిన నైరుతి రుతు పవనాలు
- వ్యవసాయ పనులు ప్రారంభించిన రైతులు
- తర్వాత మందగించిన వర్షాలు
- ఆకాశం వైపు దీనంగా చూస్తున్న పరిస్థితి

**ఖమ్మం ఉమ్మడి జిల్లా-నవభూమిప్రతినిధులు:** సీజన్ ప్రారంభమై పక్షం రోజులు దాటినప్పటికీ ఈ ఏడాది వాన జాడ కనిపించడం లేదు. దీంతో ఇప్పటికే విత్తనాలు విత్తుకున్న రైతులు, విత్తనాలు తెచ్చి పెట్టుకున్న అన్నదాతలు వాన కోసం ఆకాశంవైపు ఆశగా ఎదురుచూస్తున్నారు. మునుపెన్నడూ లేనివిధంగా ఈ వానకాలం నైరుతీ రుతుపవనాలు మే నెల చివరిలోనే రాష్ట్రాన్ని తాకాయి. ఈ ఏడాది సాధారణ వర్షపాతం తథ్యమని వాతావరణ శాఖ గత రెండు నెలల ముందుగానే ప్రకటన చేసింది. గతంలో కురవనన్ని వర్షాలు కురుస్తాయని కొందరు అధికారులు సైతం అనేకమార్లు ప్రకటించారు. దీంతో అన్నదాతలు పులకరించిపోయారు.

వ్యవసాయ పనులు ముందస్తుగానే ప్రారంభించుకోవచ్చని సంబురపడ్డారు. ఖమ్మం జిల్లావ్యాప్తంగా రైతులు వానకాలం సాగుకు అన్నీ సిద్ధం చేసుకున్నారు. కానీ.. పరిస్థితి మాత్రం అనుకున్నదానికి విరుద్ధంగా కనిపిస్తున్నది. పైగా ఎండాకాలం కొట్టినట్టే ఎండలు దంచికొడుతున్నాయి. మృగశిర కార్తె ముగింపునకు వచ్చినా రుతుపవనాల జాడ కరువైంది. దీంతో అన్నదాతలు వర్షాల కోసం కళ్లల్లో ఒత్తులు వేసుకుని ఎదురుచూస్తున్నారు. వరుణుడు కరుణించకపోవడంతో కలవరపడుతున్నారు.

ఈ ఏడాది వానకాలం సీజన్‌లో ఖమ్మం జిల్లావ్యాప్తంగా వివిధ రకాల పంటలకు సంబంధించి వేల ఎకరాల్లో రైతులు సాగుకు సిద్ధమయ్యారు. గడిచిన ఏడాది భారీ వర్షాలు, వరదల కారణంగా పంటలకు నష్టం వాటిల్లిన సంగతి తెలిసిందే. దీంతో ఈ ఏడాది ఆ లోటును పూడ్చుకునేందుకు జిల్లా రైతాంగం ఎంతో ఉత్సాహంగా సాగుకు శ్రీకారం చుట్టారు. దీనికితోడు నైరుతీ రుతుపవనాలు ముందస్తుగా రావడం, సాధారణం కంటే అధిక వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని అధికారులు ప్రకటించడంతో పదిరోజుల ముందుగానే వ్యవసాయ పనులు ప్రారంభించారు.

మే నెల ఆరంభంలోనే వాణిజ్య, అపరాల సాగుకు దుక్కులు దున్నుకున్నారు. రుతుపవనాల రాక ప్రారంభంలో ఓ మోస్తారు వర్షాలు పడడంతో ఇదే అదునుగా భావించి పత్తి విత్తనాలను సైతం విత్తుకున్నారు. మరికొందరు వరి సాగుకు సంబంధించి నారుమడులను సైతం సిద్ధం చేసుకున్నారు. దీంతో జిల్లావ్యాప్తంగా నేటివరకు జిల్లా వ్యవసాయ శాఖ గణాంకాల ప్రకారం వరి సాగు (వెదజల్లే పద్ధతి) 750 ఎకరాలు, మక్క సాగు విస్తీర్ణం 25 ఎకరాలు, పెసర 1,351 ఎకరాలు, పత్తి 23,236 ఎకరాలు, జనుము 450 ఎకరాలు, పిల్లిపెసర 10 ఎకరాలు, జీలుగ 24,538 ఎకరాలతోపాటు మరో 7,191 ఎకరాల సాగు విస్తీర్ణంలో వరి నారుమళ్లు పోసుకున్నారు. మొత్తంగా 47,551 ఎకరాల్లో సాగు పూర్తయ్యింది.

గడిచిన రెండు, మూడు రోజుల్లో మరో 20 ఎకరాల్లో రైతులు విత్తనాలను విత్తుకున్నారు. దీంతో సదరు రైతులు పంటలను కాపాడుకునేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోరు బావులు, ఇతర నీటి వనరుల సహాయంతో తడికట్టి బతికించుకునే ప్రయత్నం చేస్తున్నారు. విత్తిన పొలాల్లో సగానికి సగం మొక్కలు చనిపోవడంతో వాటి స్థానంలో కొత్త విత్తనాలను నాటుకుంటున్నారు.



# డిజిటల్ బోధన విద్యార్థులకు వరం



**ఏనుకూరు,నవ భూమి,జూన్ 18 :** ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోధన విద్యార్థులకు వరమని ప్రధానోపాధ్యాయురాలు సాగి సుజాత అన్నారు. బుధవారం మండల పరిధిలోని రాఘవపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డిజిటల్ అవేర్నెస్ డే సందర్భంగా విద్యార్థులకు డిజిటల్ బోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డిజిటల్ బోధన వల్ల విద్యార్థులు పాఠాలు సులభంగా అర్థం చేసుకోవచ్చున్నారు. వీడియోలు ప్రత్యక్షంగా చూడడం ద్వారా ఎక్కువకాలం జ్ఞాపకం ఉంచుకోవడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. ఐ ఎఫ్ వి టి వి ల ద్వారా లెసన్స్ నేర్చుకోవడం విద్యార్థులలో విషయవగహన పైన ఆసక్తిని కలిగించవచ్చు అన్నారు . గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోధన విద్యార్థులకు ఒక వరం అని, మూస పద్ధతిలో కాకుండా ఆధునికంగా నేర్చుకోవడానికి అవకాశం ఉంటుంది అని తెలియజేశారు. డిజిటల్ బోధన తో విద్య ఆకర్షణీయంగా ఉంటుందని సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతుంది అని చెప్పి విద్యార్థులలో ఆసక్తిని కలిగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రమాదభరితంగా విద్యుత్ స్థంభం, తీగలు

### భయాందోళనలో ప్రజలు



**గార్ల, నవభూమి, జూన్ 18:** గార్ల మండలం సీతంపేట ముత్యాలమ్మ గుడి సమీపంలో ప్రమాదభరితంగా విద్యుత్ తీగలు వేలాడుతుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. కట్టె స్థంభం పాతి దానికి విద్యుత్ సరఫరా తీగలను బిగించడం తో ఇటీవల వీస్తున్న ఈదురు గాలులు, వర్షాలతో వస్తున్న గాలి దూరడానికి స్థంభం కూలీ పోయి ఏ అఘాయిత్యం జరుగుతుందోనని ఆందోళన చెందుతున్నారన్నారు. కట్టె స్థంభాన్ని మార్చి వేసి సిమెంట్ స్థంభాన్ని ఏర్పాటు చేయాలని పలుమార్లు మండల ట్రాన్స్ కో అధికారులకు విజ్ఞప్తి చేసిన తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నాయి. ట్రాన్స్ కో అధికారులు పూర్తి స్థాయిలో పరిశీలన జరిపి కట్టె స్థంభం స్థానం లో నూతన సిమెంట్ స్థంభాన్ని ఏర్పాటు చేసి ప్రమాదాన్ని నివారించాలని వారు కోరుతున్నారు.

# శ్రీ రామ దూత ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం

**గార్ల, నవభూమి, జూన్ 18:** శ్రీ రామ దూత జన్మ దినోత్సవాన్ని పురస్కరించుకొని శ్రీ రామ దూత చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం గార్ల లో పేదలకు అన్నదానం నిర్వహించారు. తొలుత శ్రీ రామ దూత పేరు మీద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం స్థానిక వర్తక సంఘం భవనం లో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని గార్ల సొసైటీ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్ ప్రారంభించగా మండలం పరిధిలోని అయా గ్రామాలకు చెందిన వెయ్యి మంది పేదలు అన్నదానాన్ని ఆరగించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు జితేందర్ కుమార్ ఆగ్రవాల్, పి. రమేష్ బాబు, రావూరి వెంకట్రామయ్య, పుల్ల ఖండం వేణు, కట్టా రమేష్, కమల్ కుమార్ ఆగ్రవాల్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# గోదావరి కరకట్ట ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచాలి

◆ గ్రామపంచాయతీ అధికారులు శ్రద్ధ తీసుకోవాలి ◆ ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్

**భద్రాచలం జూలై 18 నవభూమి ప్రతినిధి:** శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి వివిధ రాష్ట్రాల నుండి భక్తులు అధికంగా వచ్చి తప్పనిసరిగా గోదావరిలో కుటుంబ సభ్యులతో కలిసి స్నానం చేసి దేవుని దర్శించుకుంటారని అందుకు కరకట్ట ప్రదేశాలన్నీ శుభ్రంగా ఉండేలా సంబంధిత గ్రామపంచాయతీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గ్రామపంచాయతీ ఈఓకు ఆదేశించారు.బుధవారం నాడు గోదావరి కరకట్ట పక్కన భద్రాచలం పరిసర ప్రాంత ప్రజలు చెత్తను ఇష్టం వచ్చినట్టుగా పడవేయడంతో మంటలు చెలరేగిన ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఈఓకు సూచనలు ఇస్తూ తడి చెత్త కానీ పొడి చెత్త కానీ ఎవరు కరకట్ట ప్రదేశాలలో వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందిని కాపలా ఉంచాలని, భద్రాచలం పట్టణం మరియు వార్డులలో సేకరించిన చెత్తను కొత్తగా నిర్మాణం చేపట్టిన డంపింగ్ యార్డ్ లోనే వేయాలని అన్నారు. కరకట్ట పక్కన చెత్తను పడేయడం వలన దోమలు ప్రబలి భద్రాచలం ప్రజలు వివిధ రకాల వ్యాధులకు గురి అయ్యే అవకాశం ఉందని, అందుకు ప్రజలు కూడా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించి తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా మీ వద్దకు వచ్చే గ్రామ పంచాయతీ ట్రాక్టర్ లో మాత్రమే వేయాలని, ఎక్కడపడితే అక్కడ ఇష్టం వచ్చినట్టు పడవేయకూడదని అన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది తప్పనిసరిగా ప్రతి వార్డు ఇంటింటికి తిరిగి చెత్తను సేకరించాలని ఆయన అన్నారు.అనంతరం కరకట్ట పక్కన తగలబడి పోతున్న చెత్త ప్రాంతాన్ని ఫైర్ ఇంజన్ ద్వారా మంటలు ప్రబలకుండా అదుపు చేయించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ ఇఓ శ్రీనివాస్ గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





### జులై 9న జరిగే దేశవ్యాప్త

# సమ్మెను విజయవంతం చేయాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి ఏజే రమేష్

**భద్రాచలం జులై 18 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ఉద్యోగ కార్మిక వ్యతిరేక విధానాలను ఖండిస్తూ జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఏజే రమేష్ కోరారు. బుధవారం స్థానిక చంద్రరావు భవనంలో జరిగిన సిఐటియు భద్రాచల పట్టణ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి సిఐటియు పట్టణ నాయకులు కొలగాని రమేష్ అధ్యక్షత . వహించగా ఏ జె. రమేష్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లలో భాగంగా ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం 12 గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ కోడ్లు అమలులోకి వస్తే ఉద్యోగులకు కార్మికులకు కనీస భద్రత ఉండదని కాబట్టి ఈ నాలుగు లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కోరారు. ఈ దేశ వ్యాప్త సమ్మెలో అనేక కార్మిక ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో జరుగుతుందని చెప్పారు. ఈ సమ్మె జయప్రదం కోసం ఉద్యోగులు కార్మికులలో పారిశ్రామిక ప్రాంతాలలో విస్తృతమైన ప్రచారం నిర్వహించాలని ఏ. జె. రమేష్ కోరారు. ఈ సమావేశంలో సిఐటియు పట్టణ అధ్యక్షుడు కే బ్రహ్మాచారి, జిల్లా కోశాధికారి శ్రీమతి జి పద్మ, సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు ప్రసంగించారు. ఈ సమావేశంలో పి సంతోష్ కుమార్, ఎన్ నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, డి రామకృష్ణ, కే ప్రతాప్, చంటి, ఎన్ వెంకటలక్ష్మి, పి శివమ్మ, యు రమా, ఎన్ సంతోష్, పి బాల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.




# ఉద్యోగుల సమస్యల పరిష్కారమే లక్ష్యం-కేయూ ఎన్జీఓస్ నాయకుల ప్రచారం

**ఖమ్మం, నవభూమి, జూన్ 18:** కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని నాన్ గెజిటెడ్ ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఈనెల 20న జరుగనున్న ఎన్నికలలో తమ ప్యానల్ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని, తమతోనే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సాధ్యమని ప్రధాన కార్యదర్శిగా ఒరిలో ఉన్న అభ్యర్థి వల్లాల తిరుపతి అన్నారు. బుధవారం స్థానిక యూనివర్సిటీ పిజి కళాశాలలో పోటీలో ఉన్న అభ్యర్థులు ప్రచారం చేశారు. కళాశాలలో విధులు నిర్వహిస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులు తమ ఓటును తమ ప్యానల్ అభ్యర్థులకు వేసి గెలిపించాలని కోరారు. గతంలో జరిగిన ఎన్నికల్లో వరుస విజయాలతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించామని అదే స్ఫూర్తితో ఉద్యోగుల సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని అన్నారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా బి నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడిగా యూనస్ మహమ్మద్, ప్రధాన కార్యదర్శిగా వల్లాల తిరుపతి, సహాయ కార్యదర్శులుగా ఏ సతీష్ బాబు, టి ప్రభాకర్, కోశాధికారిగా తాటి దామోదర్ తమ ఫ్యానల్ తరపున పోటీలో ఉన్నారని వారికి ఓటు వేసి గెలిపించాలని స్థానిక కళాశాలకు చెందిన నాన్ గెజిటెడ్ ఉద్యోగులు బి శ్రీనివాస్, పి అమర్నాథ్, వేణుగోపాల్, నరేష్ లను అభ్యర్థించారు. ఈ ప్రచారంలో కళాశాల సిబ్బంది, పలువురు అధ్యాపకులు పాల్గొన్నారు.






## తుడుందెబ్బ గుండాల మండల కమిటీ ఎంపిక



**గుండాల జూన్ 18 నవభూమి:** గుండాల మండల కేంద్రంలో తుడుం దెబ్బ నూతన గుండాల మండల కమిటీ ని తుడుందెబ్బ జిల్లా అధ్యక్షులు సనప కోటేశ్వరరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి వూకె రామకృష్ణ ఆధ్వర్యంలో గుండాల మండల కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈరోజు నుండి పూర్తి బాధ్యతలు ఈ కమిటీ ఆధ్వర్యంలో అన్ని కార్యక్రమాలు నడుస్తాయి. మండల అధ్యక్షుడుగా కుంజ రమేష్, ప్రధాన కార్యదర్శిగా సనప నరేష్, కార్యదర్శిగా బుజ్జిబాబు, ఉపాధ్యక్షుడుగా చుంచ శివ, జిగట సతీష్, మండల సహాయ కార్యదర్శిగా కొమరం వీరభద్రం, అరేం వేంకట స్వామీ, మండల సహాయ కార్యదర్శిగా కుంజ సారయ్య, వట్టం శ్రీను, సనప సుదర్శన్, పాయం సమ్మయ్య, పర్షిక పొట్టయ్య, కల్తీ రాము, ఊకె నాగరాజు కోశాధికారిగా ఎన్నుకున్నారు. పునేమ్ వీరభద్రం ఊకె ప్రభాకర్, ఈసం చంద్రయ్య సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కమిటీ అనంతరం జిల్లా అధ్యక్షుడు కోటేశ్వరరావు మాట్లాడుతూ గుండాల మండలంలో ఆదివాసీల సమస్యలు, చట్టాలు పరిరక్షణ కోసం, చట్టాలు అమలు కోసం, ఆదివాసీ స్వయం పాలన కోసం, ఎస్టీ జాబితా నుండి లాంబడీలను తొలగించుట కోసం రాజీలేని పోరాటాన్ని కొనసాగించాలని అన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రైతు సదస్సులు



**ఎర్రపాలెం,నవభూమి,జూన్ 18:** మండలంలోని రైతుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం రైతు సదస్సులు నిర్వహిస్తుందని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద అన్నారు.మండల పరిధిలోని బనిగండ్లపాడు,పెగళ్లపాడు గ్రామాల్లో బుధ వారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు.తహసిల్దార్ ఉషాశారద మాట్లాడుతూమండలంలో రైతులకుఉన్న అన్ని సమస్యలు భూభారతిచట్టం ద్వారా పరిష్కరించు కునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చిందన్నారు. రైతులుతమకుఉన్న భూసమస్యలను ఈ సదస్సుల ద్వారా పరిష్కరించు కోవాలన్నారు. బనిగండ్లపాడు రైతు సదస్సులో 109 దరఖాస్తులు, పెగడ్లపాడు గ్రామాల్లో 66 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ఎస్ రవి కుమార్, బి రాజశేఖర్,ఏఎస్ఓ జాన్ దర్గా సాహెబ్, యుడిసి శిరీష,నరేష్,చందు,వరలక్ష్మి, రెవిన్యూసిబ్బంది,రెండు గ్రామాల రైతులు,మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం అందించాలి

### కాంప్లెక్సు హెచ్‌యం హరిత



**అశ్వారావుపేట రూరల్ జూన్ 18 నవభూమి:**మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు ప్రభుత్వం నిర్ణయించిన మెనూప్రకారం అందించాలని వారానికి మూడు కోడిగుడ్లు వడ్డించాలని కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయురాలు పరుచూరి హరిత అన్నారు. అశ్వారావుపేట కాంప్లెక్సు పరిధిలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్నభోజన వంట సహాయకులకు ఒక రోజు శిక్షణను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అందించారు. ఈ కార్యక్రమంలో హరిత మాట్లాడుతూ వంట సమయంలో తగిన పరిశుభ్రత పాటించాలని యాప్రాన్ , తల క్యాప్ లను వినియోగించాలని వంట చేసేచోట పరిశుభ్రంగా ఉండేలా చూడాలని ప్రధానోపాధ్యాయులు వంట సహాయకులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రత్యేక శిక్షణపొందిన వంట సహాయకురాలు నాగదుర్గ మాట్లాడుతూ కూరలు వండే విధానాన్ని, పోషక విలువలు కలిగిన కూరలకు తీసు కోవాల్సిన కొలతలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్సు కార్యదర్శి బి సత్యనారాయణ సి ఆర్ పి ప్రభాకరాచార్యులు పాల్గొన్నారు.

# సమస్యల శాశ్వత పరిష్కారం చూపేవరకు విశ్రమించను

- పాల్వంచ ఏజెన్సీలోని ప్రతి గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తా
- ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యం
- ప్రజలు ఆశించిన అభివృద్ధిని సాకారం చేయడమే లక్ష్యం
- కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**పాల్వంచ జూన్ 18 నవభూమి ప్రతినిధి:** అపరిష్కృతంగా ఉన్న సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించేంతవరకు విశ్రమించను అని కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కారేగట్టు, సత్యనారాయణపురం, ప్రభాత్ నగర్, తావిశలగూడెం, పాండురంగాపురం, పాత సూరారం, సోములగూడెం గ్రామ పంచాయతీల పరిధిలో 1కోటి 46లక్షల రూపాయలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు, మంచినీటి పథకం నిర్మాణానికి శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ తనను నమ్మి అత్యధిక ఓటు వేసి గెలిపించి ప్రజలు ఆశించిన అభివృద్ధి సహకారం చేయటమే తన లక్ష్యమని తెలిపారు. కొత్తగూడెం నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శ నియోజకవర్గంగా నిలిపేందుకు ప్రతి చిన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాట్లు, మరింత అభివృద్ధి చేసేందుకు నిరంతరం శ్రమిస్తున్నానని తెలిపారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతిగడపకు చేర్చడమే లక్ష్యంగా నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. సుదీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిస్కారం చూపేందుకు అడుగులు వేస్తున్నామని, నియోజకవర్గ పరిధిలోని గ్రామాలు, బస్తీల్లో పక్క రహదారులు, డ్రైనేజి నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వివిధ పథకాలు, గ్రాంట్ల ద్వారా ఇప్పటికే అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, మరికొన్ని పనులకు సంబంధించి నిధుల మంజూరికోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదించినట్లు చెప్పారు. మారుమూల గ్రామాలు, గిరిజన గుంపులును మరింత అభివృద్ధి చేసి చూపెడతానని, సమిష్టి కృషి, నిర్ణయాలతో నియోజకవర్గంలో సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, అభివృద్ధిలో ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకున్నామని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అందుబాటులో ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ డి ఈ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏడిఈ, సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా, రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబా, జిల్లా సమితి సభ్యులు బండి నాగేశ్వరరావు ఉప్పుశెట్టి రాహుల్,







గుండాల నాగరాజు, నాయకులు మన్యం వెంకన్న, మాజీ ఎంపీటీసీ వీర మోహన్ రావు, ఉండ్రాతీ రవి, చెన్నయ్య, అన్నారపు వెంకటేశ్వర్లు, గిరి, నిమ్మల రాంబాబు, కొంగర అప్పారావు, అమృతరావు, వజ్జ వాసు, వెంకట ముత్యం, గురువేష్, సురేష్, సుధాకర్, ప్రభాకర్, రామకృష్ణ, రామాచారి, కృష్ణ, అజిత్, కాంగ్రెస్ నాయకులు ఎర్రంశెట్టి మధు, వివిధ శాఖల డిఈలు, ఏఈలు, అధికారులు, స్థానిక ప్రజలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# పోలీసుల ఆధ్వర్యంలో కమ్యూనిటీ కనెక్ట్ ప్రోగ్రామ్

- దామెరతోగు, నేతకాని గుంపు ఆదివాసీ ప్రజలకు దోమతెరలను పంపిణీ చేసిన గుండాల పోలీసులు

**గుండాల జూన్ 18 నవభూమి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు బుధవారం గుండాల మండలంలోని దామెరతోగు గ్రామంలో నేతకాని గుంపులో పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి.నరేందర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రజలు మావోయిస్టులకు ఎట్టి పరిస్థితుల్లో సహకరించవద్దని తెలిపారు. ప్రజలు ప్రభుత్వానికి సహకరిస్తూ అభివృద్ధి దిశగా పయనించాలని తెలిపినారు. అభివృద్ధిని అడ్డుకునే మావోయిస్టులకు సహకరించవద్దని తెలిపారు. మావోయిస్టులవి కాలం చెల్లిన సిద్ధాంతాలని తెలిపినారు. ఇల్లందు డిఎస్పి చంద్రభాను మాట్లాడుతూ యువత, పిల్లలు విద్య ద్వారానే ఉన్నత స్థానాలకు చేరుకుంటారని తెలిపారు. అసాంఘిక శక్తులకు సహకరించి, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేస్తూ అనవసరంగా కేసులు, జైలు పాలు కావద్దని సూచించారు. వర్షాకాలంలో తమ ఇండ్ల చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అధికంగా మురుగు నీరు చేరడం వలన దోమలు అధికమై డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ వంటి విషపూరిత జ్వరాల బారిన పడే అవకాశం ఉందని అధికారులు సూచించారు. అనంతరం అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్, డిఎస్పి చంద్రబాను లు తమ చేతుల మీదుగా అక్కడ నివసించే ప్రజలకు 50 దోమ తెరలను పంపిణీ చేశారు. పిల్లలకు నోట్ బుక్స్,పెన్నులు పంచారు. మొబైల్ నెట్వర్క్ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. దోమతెరల పంపిణీకి సహకరించిన ప్రాణిక్ హీలింగ్ ఫౌండేషన్ మెంబర్ పాషా ను అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గుండాల సీఐ రవీందర్, ఎస్సై రవూఫ్, గుండాల పోలీసు సిబ్బంది, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.







## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె

### సీఐటీయు



**గుండాల జూన్ 18 నవభూమి:** కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఎన్ డీ ఏ ప్రభుత్వం కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నదని కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చేసే విధంగా కార్పోరేట్ శక్తులకు ఆకులంగా పనిచేస్తున్నదని అందులో భాగంగా కార్మికులు 1826 నుండి1990 వరకూ ప్రభుత్వాలు, యాజమాన్యాల తో పోరాడి తేచ్చుకున్న 44చట్టాలను నిర్వీర్యం చేస్తూ 29 చట్టాల స్థానే నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చిందని దానికి వ్యతిరేకంగా శ్రామిక వర్గాలు ఐక్యమై ప్రభుత్వం మెడలు వంచి తమ చట్టాలు పునరుద్ధరించు కోవాలని సిఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి పిలుపు నిచ్చారు. బుధవారం గుండాల సిఐటీయూ ఆఫీసు లో జరిగిన సిఐటీయూ ఆళ్లపల్లి గుండాల మండలాల కమిటీ సంయుక్త సమావేశం పాయం సారమ్మ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గతనెల 20 న జరగవలసిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె దేశ సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో జూలై 9కి వాయిదా పడిందని, ఈ సమ్మె రాజకీయ పరిణామాలలో మార్పులు తెచ్చే చరిత్రాత్మ సమ్మె అని ఈ సమ్మెకు రైతు, వ్యవసాయ కార్మికులు సంపూర్ణంగా మద్దతు నిస్తూ గ్రామీణ హర్తాళ్ కు పిలుపు నిచ్చాయని ఆయన అన్నారు. తాళ్లూరి కృష్ణ మాట్లాడుతూ గ్రామ గ్రామాన కార్మిక పని ప్రదేశాలు నివాస ప్రాంతాల్లో విరివిగా సమ్మె ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వజ్జ సుశీల, సడియం సుగుణ, నజ్మా, పొంబోయిన లక్ష్మీ, పూలమ్మ, కావేరి, కౌసల్య, కళావతి, సులోచన, యశోద, సరోజ, విజయ లక్ష్మి వెంకటమ్మ,, రమణ, ఉమాదేవి, చంద్రకళ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## స్కూల్ విద్యార్థులకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో నోట్ బుక్స్, ప్లేట్ల పంపిణీ



అశ్వారావుపేట టౌన్ జూన్ 18 నవభూమి: అశ్వారావుపేట మండలం నందిపాడు గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ లో స్కూల్ పిల్లలకు 120 భోజనం ప్లేట్స్ 120 గ్లాసులు వాటర్ గ్లాసులు మరియు నోట్ బుక్స్ పెన్నులు బట్టలు బిస్కెట్స్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సీఐ పింగళి నాగరాజు చేతుల మీదగా వాసవి క్లబ్ జోన్ చైర్పర్సన్ శీమకుర్తి సుబ్బారావు వారి అమ్మ, నాన్న జ్ఞాపకార్థం స్కూల్ పిల్లలందరికీ ఈ విధంగా సదుపాయం ఏర్పాటు చేశారు, వాసవి క్లబ్ అధ్యక్షులు బాలగంగాధర్ స్కూల్ టీచర్ కృష్ణారావు మాస్టర్ గ్రామ పెద్దలు తదితరులు అందరు పాల్గొన్నారు. కారం వీరస్వామి శీమకుర్తి ఉమామహేశ్వరరావు అందరూ పాల్గొన్నారు. సిఐ పిల్లలకు దగ్గరుండి ఏ విధంగా ఉంది పరిశీలన చేసి పిల్లలకి ఫుడ్ మంచిగా ఉందా లేదా ఆయాలని అడిగి తెలుసుకొని ఫుడ్ చెక్ చేసినారు. మీరు ప్రూష్టిగా పిల్లలకు ఆహారం పెట్టండి మంచిగా చూసుకోండని స్కూల్ టీచర్స్ కి తెలియపరిచారు. స్కూల్ మొత్తం పరిశుభ్రత గా ఉండాలి దోమలు రాకుండా చూసుకోండని స్కూలు మొత్తం ప్రాంగణం మొత్తం తిరిగి చూశారు. పిల్లలతో మీరు ఎలా చదువుచున్నారు అని టీచర్స్ ని అడిగి తెలుసుకున్నారు.

## ఆయుర్వేదిక్ వైద్యశాల ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**తిరుమలయపాలెం నవభూమి జూన్18** అంతర్జాతీయ యోగా డే సందర్భంగా బుధవారం ఖమ్మం నగరంలోని అంబేద్కర్ మహిళా గురుకుల కళాశాల నందు విద్యార్థినులకు యోగ నేర్పించి ఆయుర్వేదిక్ వైద్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు సుమారు 175 మంది విద్యార్థులకు జలుబు దగ్గు జ్వరం కి ఉచితంగా మందులు పంపిణీ చేశారు అదేవిధంగా కేవీఎం హైస్కూల్లో మెడికల్ క్యాంపు నిర్వహించి 55 మంది విద్యార్థులకు మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో వైద్యశాల సీనియర్ వైద్యాధికారి పి దశరథ్ ఫార్మసిస్ట్ ఎస్ ప్రకాష్ రావు ఎంఎన్ఓ పి క్రాంతి కుమార్ యోగా శిక్షకులు టి ప్రసన్న ఎం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు

### సింగరేణి వ్యయ నియంత్రణ చర్యలకు

# జాతీయ స్థాయి గుర్తింపు

- ప్రతిష్టాత్మక ఐసీఎంఏఐ పురస్కారానికి ఎంపిక
- 23న ఢిల్లీలోని విజ్ఞాన భవన్‌లో ప్రదానం
- మెగా పరిశ్రమల విభాగంలో మూడో బహుమతి కైవసం
- సంస్థ సీఎండీ బలరామ్ హర్షం

**కొత్తగూడెం జూన్ 18 నవభూమి ప్రతినిధి:** సింగరేణి అవలంబిస్తున్న వ్యయ నియంత్రణ చర్యలకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది. దేశంలో పార్లమెంటు చట్టం క్రింద ఏర్పడిన చట్టబద్ధ ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఎంఏఐ) వారు ఏటా ప్రదానం చేసే జాతీయ స్థాయి పురస్కారానికి సింగరేణి ఎంపికైంది. సింగరేణి అనుసరిస్తున్న వ్యయ నియంత్రణను ప్రశంసిస్తూ మెగా పరిశ్రమల విభాగంలో ఐసీఎంఏఐ తృతీయ బహుమతికి ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ పేర్కొంది. 2024 సంవత్సరానికి గాను నేషనల్ అవార్డు ఫర్ ఎక్స్ లెన్స్ ఇన్ కాస్ట్ మేనేజ్మెంట్లో తృతీయ బహుమతికి సింగరేణిని ఎంపిక చేసినట్లు ఐసీఎంఏఐ అధ్యక్షులు సి.ఎం.ఎ. బిభూతి భూషణ్ నాయక్ పేర్కొన్నారు. సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి, నేషనల్ కంపెనీ లా అప్పీలెట్ ట్రిబ్యూనల్ ఛైర్పర్సన్ జస్టిస్ ఎస్.జె. ముఖోపాధ్యాయ నేతృత్వంలోని న్యాయ నిర్ణేతల బృందం సింగరేణిని మూడవ బహుమతికి ఎంపిక చేసినట్లు వెల్లడించారు. ఈ నెల 23 న సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్లో బహుమతి ప్రదానం ఉంటుందన్నారు. అదే రోజు ఉదయం విజ్ఞాన భవన్ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ముఖ్య అతిథిగా పాల్గొనే 12వ జాతీయ విద్యార్థుల స్నాతకోత్సవంలో బహుమతి గ్రహీతలు కూడా పాల్గొనాల్సిందిగా కోరారు. ప్రభుత్వ సంస్థల్లో మెగా పరిశ్రమల విభాగంలో అనేక పరిశ్రమలు ఉండగా వీటిలో ఖర్చు నియంత్రణలో సింగరేణి సంస్థకు మూడో స్థానం లభించడం పట్ల ఛైర్మన్ ఎన్. బలరామ్ తన సంతోషం వ్యక్తం చేశారు. ఇది సింగరేణి ఉద్యోగులు, అధికారుల సమష్టి కృషికి లభించిన గుర్తింపు అని పేర్కొన్నారు. ఛైర్మన్ గానే కాక, డైరెక్టర్ ఫైనాన్స్ గా ఏడు సంవత్సరాలుగా విశేష సేవలు అందిస్తున్న ఎన్. బలరామ్ ఖర్చు నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆర్థికపరమైన అంశాల్లో పలు సంస్కరణలను తీసుకొచ్చారు. ముఖ్యంగా ఉత్పత్తి ఖర్చులు తగ్గించడం కోసం పలు రకాల చర్యలు తీసుకున్నారు. బొగ్గు, ఓవర్ బర్డెన్ తొలగింపులో తీసుకున్న ఆర్థిక వెసులుబాటు చర్యలు ఉత్పత్తి, ఉత్పాదకతలు పెంచడానికి ఎంతగానో దోహదపడ్డాయి. భారీ యంత్రాలకు కావలసిన విడి భాగాలను గతంలో ఇబ్బడి ముబ్బడి గా కొంటుండేవారు, అయితే స్పేర్ పార్ట్శు కచ్చితంగా ఎన్ని అవసరమో అంచనా వేసి అన్ని మాత్రమే కొనడం వల్ల భారీ వ్యయ నియంత్రణ సాధించగలిగారు. ఇవే కాకుండా ప్రతీ విభాగంలో వృథాను అరికట్టారు. గనుల వారీగా వ్యయ నియంత్రణ చర్యలు చేపట్టారు. ఇది మంచి ఫలితాలను ఇచ్చింది. వీటన్నిటికన్నా ముఖ్యంగా సింగరేణి సంస్థలోని అన్ని రకాల ఆర్థిక వ్యవహారాలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహించడం వల్ల దుబారాకు అవకాశం లేకుండా, అన్ని వ్యవహారాలు పారదర్శకంగా నిర్వహించబడుతున్నాయి. బొగ్గు అమ్మకాలు, సింగరేణికి కావలసిన యంత్రాలు, వస్తువుల కొనుగోళ్లు, సింగరేణి పొందే సేవలు, కార్మికుల జీత భత్యాలు, అలవెన్స్ లు, బోనస్ లు, ఇలా కీలకమైన విభాగాల్లో అన్ని రకాల ఆర్థిక లావాదేవీలను ఎస్.ఎ.పి ద్వారా నిర్వహిస్తూ పెద్ద ఎత్తున వ్యయ నియంత్రణ సాధించబడింది.



## సిపిఐ అశ్వారావుపేట పట్టణ కౌన్సిల్ సమావేశం

- మున్సిపాలిటీ ఎలక్షన్స్‌లో సిపిఐ పార్టీ కార్యాచరణ
- స్థానిక సమస్యలపై సిపిఐ పార్టీ కార్యాచరణ పార్టీ నిర్మాణం

**అశ్వారావుపేట టౌన్ జూన్ 18 నవభూమి:** అశ్వరావుపేట మున్సిపాలిటీగా అవతరించిన తర్వాత భారత కమ్యూనిస్టు పార్టీ పట్టణ కమిటీని ఫిబ్రవరి 2025న ఏర్పాటు చేయడం జరిగింది. 58 సభ్యులతో కూడిన పట్టణ కౌన్సిల్ కు బుధవారం రెండవ కౌన్సిల్ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూ పట్టణ కౌన్సిల్లో ఉన్న ప్రతి ఒక్క సభ్యుడు పార్టీ నిర్మాణానికి కృషి చేయాలని అన్నారు. వివిధ శాఖలలో ఉన్న శాఖా కార్యదర్శులు వారి శాఖలలో పార్టీ సభ్యత్వాన్ని పెంచే విధంగా పని చేయాలని అదేవిధంగా ప్రజలతో మమేకమై పనిచేస్తూ వారి శాఖలలో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేయాలని, పరిష్కారం కానిపక్షంలో సిపిఐ పట్టణ కమిటీ దృష్టికి తీసుకురావాలనీ ఆయన అన్నారు. వచ్చే అశ్వరావుపేట మున్సిపాలిటీ ఎలక్షన్స్ లో మన అభ్యర్థులను గెలిపించుకునే దిశగా మన అడుగులు ఉండాలని ఆయన అన్నారు. ఎలక్షన్స్ ఏ ఒక్కరి బాధ్యత కాదని ప్రతి కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడు బాధ్యతగా తీసుకొని కృషి చేయాలని ఆయన అన్నారు. మున్సిపాలిటీ ఎలక్షన్ సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్త వహించాలని వీలైనంత స్థానాల్లో మన అభ్యర్థులను గెలిపించుకోవాలని ఆయన అన్నారు. సిపిఐ మండల ఇన్చార్జి గన్నిన రామకృష్ణ మాట్లాడుతూ ప్రతి ఒక్క కౌన్సిల్ సభ్యుడు ఐక్యమత్యంతో గొడవలు పడకుండా పార్టీని ముందుకు నడిపించడానికి పనిచేయాలని అన్నారు. ఏఐటీయూసీ మండల కార్యదర్శి పటాన్ జలాల్ మాట్లాడుతూ సిపిఐ పార్టీకి ఎంతో చరిత్ర ఉందని, ఎంతోమంది నాయకులు ప్రజా శ్రేయస్సు కోసం ఎన్నో పోరాటాలు చేసి అసువులు బాసారని.





వారి స్ఫూర్తితో నూతన నాయకత్వం పనిచేయాలని ఆయన అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్ మాట్లాడుతూ పట్టణ కౌన్సిల్లోని సభ్యులందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని, నూతన నాయకత్వం ఉత్సాహంతో పనిచేసి పార్టీని మరింత ముందుకు నడిపించాలని ఆయన అన్నారు. ప్రస్తుతం పట్టణంలో ఉన్న అనేక సమస్యల మీద పేద ప్రజలకు అండగా నిలబడి పోరాటం చేయాలని ఆయన అన్నారు. పట్టణ సహాయ కార్యదర్శి సయ్యద్ జాకీర్, డిహెచ్పిఎస్ నాయకులు చల్లా రమాదేవి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం, మండల సిపిఐ ఇంచార్జ్ గన్నిన రామకృష్ణ, మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు, అశ్వారావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయకాంత్, ఏఐటియుసి మండల కార్యదర్శి పటాన్ జలాల్, డివిజన్ కమిటీ సభ్యులు జోగిరాజు, పట్టణ సహాయ కార్యదర్శిలు సయ్యద్ జాకీర్, జక్కం బలరాం మరియు పట్టణ కౌన్సిల్ సభ్యులు, ప్రజా సంఘాల నాయకులు చీపుర్ల సత్యవతి, షేక్ రిజ్వానా, అనిల్, ముత్తు, గద్దా సూర్య కుమారి, షేక్ రసూల్ బి, చల్లా రమాదేవి, బద్దె రమాదేవి, రోహిణి, పిల్లి దుర్గ, ఎం దుర్గ తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు




**జూలూరుపాడు, జూన్ 18 (నవభూమి ప్రతినిధి)** ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీ లను అమలు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సిపిఎం పార్టీ మండల కమిటీ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అనేక రకాల వాగ్దానాలు చేసింది.వాటిలో అసరా పెన్షన్ లు రెట్టింపు,మహిళకు 2500 రూపాయల ఆర్థిక సహాయం వంటి పథకాలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా సమగ్రంగా ఋణ మాఫీ అమలు చేయాలని, అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం వర్తింప చేయాలని కోరారు. సీతా రామ ప్రాజెక్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా మొత్తానికి సాగు నీరు అందించాలని,మండలంలో ప్రతి ఎకరాకు కాలువల ద్వారా నీరిచ్చి చెరువులు నింపాలని అన్నారు. 420 హామీలను తక్షణమే అమలు పరచాలని లేని పక్షంలో స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి కోసం కృషి చేస్తామని అన్నారు. నూతనంగా సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులుగా బోడా అభిమిత్ర, ధరావత్ రమేష్ ను ఎన్నుకున్నట్లు చెప్పారు.ఈ సమావేశంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యాసా నరేష్,గార్లపాటి వెంకట్,వలమల చందర్ రావు,పద్దం సుగుణ,గడిదేసి కనకరత్నం,ఊడల వెంకటేశ్వర్లు, రెడ్డి బోయిన గోవింద్,మాలోత్ రాములు,జెల్లిక రాధాకృష్ణ పాల్గొన్నారు.

## త్రీ టౌన్ ఇన్‌స్పెక్టర్‌ను సన్మానించిన లయన్స్ క్లబ్



**కొత్తగూడెం జూన్ 18 నవభూమి ప్రతినిధి:** పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ను లయన్స్ క్లబ్ తరపున బుధవారం అభినందించారు. జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా సీఎం చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో లయన్ కోనేరు నాగేశ్వరరావు, మొరిశెట్టి మోహనరావు, కూరశ్రీధర్, రావి రాంబాబు, లగడపాటి రమేష్, బండి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## జాతి వైరం మరిచి స్నేహగీతం

**మధిర, -నవభూమి:** జాతి వైరం మరిచిన కుక్క, కోతి స్నేహం అందరిని ఆకట్టుకుంటుంది. ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గంలోని చింతకాని మండలం జగన్నాథపురం గ్రామంలో కోతి, కుక్క స్నేహంగా ఉంటూ కలిసి మెలిసి తిరుగుతున్నాయి. ఈ సన్నివేశాన్ని చూసి స్థానికులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. ఖమ్మం-బోనకల్లు రోడ్‌లో గల జగన్నాథపురం గ్రామంలో పెంపుడు కుక్క మీద కోతి పడుకుంటే కుక్క మోసుకుంటూ రోడ్డు వెంబడి నడుచుకుంటూ వెళ్తుంది. ఆ రెండు జంతువుల మధ్య జాతి వైరం ఉన్నప్పటికీ స్నేహంగా కలిసి మెలిసి తిరుగుతున్నాయి.



### హత్య కేసుకు సంబంధించి పరారీ నిందితులను

# అరెస్ట్ చేసిన పోలీసులు




**భద్రాచలం జూన్ 18 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఏ ఎస్ ఆర్ కాలనీ లో జరిగిన కణితి సతీష్ హత్య కేసు కు సంబంధించి తొమ్మిదో తారీకు జరిగిన హత్య కేసు సంబంధించి ప్రధాన నిందితుడైన గుంజా సాయి రామ్ ను అరెస్ట్ చేయడం జరిగింది. తదుపరి పరారిలో ఉన్న నింధితుల గాలింపు కొనసాగింపు చర్యలలో భాగంగా ఈరోజు విక్రాంత్ కుమార్ సింగ్, ఐపీఎస్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, భద్రాచలం పరారిలో ఉన్న నింధితులలో 6 మంది నింధితులను అరెస్ట్ చేయనైనది. ఇట్టి వారిని కోర్ట్ లో హాజరు పర్చడం జరుగుతుంది, మిగిలిన ముద్దాయిల కోసం పోలీస్ బృందాలు గాలింపు చర్యలు కొనసాగిస్తూన్నాయి. పట్టుబడినవారి వివరములు 1) మురాల ప్రదీప్ (లేట్) రాజు, వయస్సు: 34 సం, కులం: మాల, వృత్తి: ఎలక్ట్రిషన్, డ్రైవర్స్ కాలనీ భద్రాచలం, కొత్తగూడెం. 2) కొండవీటి భవన్ కళ్యాణ్, ఆనంద్ బాబు, వయస్సు: 25 సం, కులం: చౌదరి, వృత్తి వ్యాపారం, నందమూరి కాలనీ, క్రాంతి, దగ్గర, భద్రాచలం, కొత్తగూడెం జిల్లా. 3) దామర్ల రమేష్, (లేట్) ఏడుకొండలు, వయస్సు: 31 సం, కులం: చాకలి, వృత్తి: ప్రైవేట్ ఉద్యోగి, శ్రీరామ్ నగర్ కాలనీ, ఏటపాక మండలం,ఏ ఎస్ ఆర్ జిల్లా. 4) షేక్ షరీఫ్, మైన్ సాహెబ్, వయస్సు: 27 సం, కులం: ముస్లిం, వృత్తి: మొబైలు రిపేర్ షాప్, జగదీష్ కాలనీ, భద్రాచలం, కొత్తగూడెం జిల్లా. 5) పగిడిపాటి మురళి కృష్ణ, బన్ను, ప్రకాష్, వయస్సు: 20 సం, కులం: మాదిగ, వృత్తి: తాపీ పని, లంబాడీ కాలనీ భద్రాచలం, కొత్తగూడెం జిల్లా. 6) వల్లెపు నాని, రాంబాబు, వయస్సు: 21 సం, కులం: వడ్డెర, వృత్తి: కులీ, సారపాక, బూర్గంపాడు మండలం, కొత్తగూడెం జిల్లా. తదితరులను రిమాండ్ చేయడం జరిగింది అని అన్నారు

### టియుసిఐ రాష్ట్ర మహాసభలను

# జయప్రదం చేయండి




**ములకలపల్లి జూన్ 18 నవభూమి:** ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయయాలని, కార్మికులకు టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నూపా భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం నాడు మండలంలో మూకమామిడిలో తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయితీ వర్కర్స్ తో కలసి గోడపత్రిక ను ఆవిష్కరించారు. అనంతరం నూపా భాస్కర్ మాట్లాడుతూ టియుసిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు జూన్ 21 22 తేదీ లో నిజామబాద్ జిల్లా కేంద్రంలో జరుగుతున్నాయని, 21న భారీ కార్మిక ప్రదర్శన బహిరంగ సభ జరుగుతున్నదని, ఈ బహిరంగ సభలో ఆల్ ఇండియా అధ్యక్షులు అమ్రిష్ పటేల్ పాల్గొని ప్రసంగిస్తారని కావున కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. 22న మహాసభ జరుగుతుందని ఈ మహాసభలను ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ఆహ్వాన సంఘం అధ్యక్షులు ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి ప్రారంభిస్తారని తెలిపారు. గ్రామ పంచాయితీలో పనిచేస్తున్న వర్కర్స్ పట్ల, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపెట్టుతున్నాయని ఆరోపించారు. రూ.9700 రూపాయల, చాలీ చాలని జీతాలతో అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనే సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం కనీస వేతనం 26000 రూపాయలు ఇవ్వాలని భాస్కర్ డిమాండ్ చేసారు. ఈ సభలలో ముఖ్యంగా దేశంలో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి రాబోయే కాలంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా, కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను సవరణ పేరిట కార్మికులను పెట్టుబడిదారులకు కట్టు బానిసలు చేసే మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా, ఈ మహాసభల్లో ప్రధానంగా దేశంలో కార్మిక వర్గం ఎదురుకుంటున్న సమస్యలపై చర్చించటం జరుగుతుందని తెలిపారు. ఈ సభలకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కెజిబివి, సింగరేణి, బీడీ, మున్సిపల్, భవన నిర్మాణరంగం, గ్రామ పంచాయతీ, మధ్యాహ్న భోజన వర్కర్స్, మిషన్ భగీరథ, ఆశ, అంగన్వాడి తదితర రంగాల నుండి కార్మికులు పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతి శీల గ్రామ పంచాయితీ వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకుడు కోండ్రు శ్రీను, వర్కర్స్ బత్తుల సంజీవరావు, కొర్సా వెంకటేష్, కుంజా నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## సివిల్ పిట్ కార్యదర్శిగా సందబోయిన శ్రీనివాస్



**రామవరం, -నవభూమి:** కొత్తగూడెం ఏరియా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో నూతన పిట్ కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. సివిల్ పిట్ కార్యదర్శిగా సందబోయిన శ్రీనివాస్, అసిస్టెంట్ పిట్ కార్యదర్శులుగా జి.అప్పారావు, సలిగంటి వెంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీగా టి.నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీగా ఎం.శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా జె.ప్రకాశ్, ఎస్.శివకుమార్, అడ్వైజర్‌గా కె.రాజేశ్వరరావు ఎన్నికయ్యారు. నూతన పిట్ కమిటీని సీపీఐ పార్టీ అనుబంధ గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి వట్టికొండ మల్లికార్జున్ సివిల్ డిపార్ట్‌మెంట్ హెచ్.ఓ.డి ఏజీఎం (సివిల్) రామకృష్ణకు పరిచయం చేశారు.ఈ సందర్భంగా వట్టికొండ మల్లికార్జున్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారంలో పిట్ కమిటీలు ముఖ్యపాత్ర పోషిస్తాయన్నారు. ఉత్పత్తి, ఉత్పాదక సజావుగా జరగడానికి కార్మిక సంఘ నాయకులు ముఖ్యపాత్ర పోషిస్తారని తెలిపారు. అదేవిధంగా సివిల్ డిపార్ట్‌మెంట్‌లో గుర్తింపు సంఘం పిట్ కమిటీ ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు యాజమాన్యంతో నిరంతరం చర్చిస్తూ పరిష్కరిస్తామని పిట్ కమిటీ సభ్యులు తెలిపారు.అనంతరం సివిల్ డిపార్ట్‌మెంట్ హెచ్.ఓ.డి రామకృష్ణకి పిట్ కమిటీల పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఆర్గనైజ్ సెక్రటరీ జి.వీరాస్వామి, సహాయ కార్యదర్శి గట్టయ్య, సత్తుపల్లి కార్యదర్శి సుధాకర్, ఆఫీస్ బెరర్స్, ఎస్.నాగేశ్వరరావు, మండల రాజేశ్వరరావు, గుమ్మడి వీరయ్య, హీరాలాల్, ట్రేడ్స్ మెన్ కమిటీ అధ్యక్షుడు ఆర్.సాంబమూర్తి, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి శ్రీనివాస్ (కమల్),సివిల్‌డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు పాల్గొన్నారు.